మెడికల్ కళాశాల సమస్యలపై ఆరా

కాలేజీని సందర్శించిన మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల

వికారాబాద్, ఫిబ్రవరి 10 : వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్ఏపీ కళాశాలలోని పీజీ బ్లాక్‌లో తాత్కాలికంగా ఉన్న జిల్లా మెడికల్ కళాశాలలోని బాలికల హాస్టల్‌లో పలు సమస్యలు ఉన్నాయని మున్సిపల్ చైర్‌పర్సన్ దృష్టికి రావడం జరిగింది. ఇందులో భాగంగా వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల శుక్రవారం సాయంత్రం పీజీ బ్లాక్‌లో ఉన్న మెడికల్ కళాశాల బాలికల హాస్టల్‌ను సందర్శించారు. విద్యార్థినులతో మాట్లాడి పలు సమస్యలు తెలుసుకున్నారు. వికారాబాద్ జిల్లాలో ఈ ఏడాది నూతనంగా ప్రారంభమైన మెడికల్ కాలేజీలో చదువుతున్న మెడికల్ విద్యార్థినులకు ఎస్ఏపీ కాలేజ్ పీజీ బ్లాక్‌లో కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశాల మేరకు తాత్కాలికంగా హాస్టల్ సదుపాయం కల్పించారు. ప్రధానంగా కరెంటు సమస్య, బాత్రూంలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీరు పట్ల అనేక ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థినులు, చైర్‌పర్సన్ దృష్టికి తీసుకొచ్చారు. ఇందుకు స్పందించిన చైర్ పర్సన్ తన సొంత నిధులతో కరెంటు వైరింగ్ సమస్యలు, లైట్లు, స్విచ్ బోర్డులు, నల్లాలు, తాగునీరు తదితర సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే కరెంటు సరిగ్గా రావడం లేదని చెప్పడంతో విద్యుత్ అధికారులతో మాట్లాడి కరెంటు సమస్య లేకుండా చూడమని సూచించారు. ప్రధానంగా యు.జి.డి సమస్యను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. సమస్యలుంటే నా దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, శ్రీ జెల్ల సుందర్ రాజు తండ్రి జెల్ల దాసు, గ్రా॥ నందిగామ, మండలము కొత్తూర్, జిల్లా రంగారెడ్డి వాస్తవ్యులు స్వార్జితం క్రింద సంపాధించిన ఆస్థిని తనఖా పెట్టుకొని శ్రీరామ్ ఫైనాన్స్, L.T.D షాద్‌నగర్ బ్రాంచ్ వారు లోన్ ఇవ్వడానికి నిశ్చయించినారు. కావునా ఈ యొక్క ఆస్థిపై ఎవరికైనా ఎలాంటి ఆరోపణలు గాని ఆక్షేపణలు గాని ఉన్నయెడల 3 రోజులలోపు మా బ్రాంచి నందు సంప్రదించగలరు. లేనిచో ఈ యొక్క ఆస్థిపై ఎలాంటి వివాదాలు లేనిదిగా పరిగణించి మా క్లయింటు ముందుకు సాగుతారు.

ఆస్థి వివరాలు: గ్రా॥ నందిగామ, మం॥ కొత్తూర్, జిల్లా రంగారెడ్డి నందిగామ గ్రామ శివారులో ప్లాటు నెం.7, సర్వే నం.609 యొక్క వైశాల్యము 136 చ.గజముల ప్లాటు కలదు.

హద్దులు : తూర్పు : శ్రీ సాయి డెవలపర్స్ సర్వే నెం.609, **పడమర :** జి.వి.రోడ్డు, **ఉత్తరము:** శంకరయ్య గృహము, **దక్షిణము:** ప్లాటు నెం.6

బి.రాజశేఖర్ రాజు, అడ్వకేట్
ఇం.నెం. 12-24, నెహ్రూ కాలనీ, షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం. సెల్: 9849415189

క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

తాండూరు రూరల్, ఫిబ్రవరి 10 : తాండూరు మండల విద్యావనరుల కేంద్రంలో శనివారం ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌తోపాటు డైరీని తహసీల్దార్ తారాసింగ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుదర్శన్‌రెడ్డి, ఎంఈవో వెంకటయ్యగౌడ్, హెచ్ఎం సత్యనారాయణ, ఇందుప్రియ, జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి మహేశ్, కోశాధికారి సుధీర్, వెంకట్‌రాములు, శ్రీనివాస్, ఆరాధన, నళిని, కరుణమయుడు, నరేందర్, ఈశ్వర్, సంతోష్, రామకృష్ణ, ఆంజయ్య, ప్రభులింగంగౌడ్, తదితరులు ఉన్నారు.

గ్రామాల్లో అభివృద్ధి పనులు భేష్

పులుమద్ది గ్రామాన్ని సందర్శించిన టీఎస్ఐఆర్‌డీలో శిక్షణ పొందుతున్న ఆఫీసర్ల బృందం

కంపోస్ట్ తయారీ విధానాన్ని పరిశీలిస్తున్న ప్రత్యేక బృందం

వికారాబాద్, ఫిబ్రవరి 10 : వికారాబాద్ మండల పరిధిలోని పులుమద్ది గ్రామాన్ని శనివారం నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ (టీఎస్ఐఆర్‌డీ)లో శిక్షణ పొందుతున్న వివిధ రాష్ట్రాల బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లు పంచాయతీ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లు, కార్యదర్శులు వారి శిక్షణలో భాగంగా సందర్శించారు. పులుమద్ది గ్రామ పంచాయతీ పరిధిలో చేపట్టిన అన్ని పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యంగా కంపోస్ట్ షెడ్డు, పల్లె ప్రకృతి వనం, తెలంగాణ క్రీడా ప్రాంగణం, బృహత్ పల్లె ప్రకృతివనం, క్రిమిటోరియం, గ్రామపంచాయతీ పనితీరు దానికి సంబంధించిన రికార్డుల నిర్వహణ లాంటి అన్ని అంశాలను పరిశీలించారు. వీరికి డిప్యూటీ సీఈవో, ఎంపీపీ, ఎంపీడీవో, ఎంపీవోలు పూర్తి వివరాలు తెలిపారు. గ్రామపంచాయతీ అద్భుతమైన, ఆశ్చర్యకరమైన పనులను చేపడుతుందని వారు హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో చేపట్టిన పనులను చూసి ప్రశంసించారు. ఈ సందర్భంగా ప్రత్యేక బృందం అధికారులను ఘనంగా సన్మానించారు. వీరి వెంట మండల పరిషత్ అధ్యక్షుడు చంద్రకళా కమల్‌రెడ్డి, డిప్యూటీ సీఈవో సుభాషిణి, ఎంపీడీవో సత్తయ్య, ఎంపీవో నాగరాజు, ఏపీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్ తదితరులు ఉన్నారు.

గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

ఎస్సై శ్రీధర్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

మర్పల్లి, ఫిబ్రవరి 10 : గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఎస్సై శ్రీధర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గనాపూర్‌లో గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ప్రధాన చౌరస్తాల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామస్తులందరూ కలిసి తీర్మానం చేసినందుకు అభినందించారు. ఎలాంటి ఘటనలు జరిగినా తెలుసుకోవచ్చని తెలిపారు. కొత్త వ్యక్తులను గుర్తించేందుకు వీలుంటుందని, నేరాలను అరికట్టేందుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం ఎస్సై శ్రీధర్, పంచాయతీ కార్యదర్శి అశోక్‌ను గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సంగప్ప, షఫీయొద్దీన్, మల్లేశం, సుగ్రీవ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

బుక్ కీపర్ మల్లేశంపై సస్పెన్షన్ వేటు

దోమ, ఫిబ్రవరి 10 : మండల పరిధిలోని మోత్కూర్‌లో గ్రామ మహిళా సంఘం బుక్ కీపర్‌గా విధులు నిర్వహిస్తూ ఆర్థిక లావాదేవీల విషయంలో అవకతవకలకు పాల్పడిన కటికె మల్లేశం సస్పెన్షన్‌కు గురయ్యారని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ నుంచి ఆదేశాలు అందిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కొన్నేండ్ల క్రితం శివశ్రీ మహిళా సంఘం నిధుల దుర్వినియోగానికి పాల్పడిన విషయమై ఆ సంఘం సభ్యులు గత నెల 17న ఏపీఎం సురేశ్‌కు ఫిర్యాదు చేశారు. పరిశీలించిన అధికారులు ఈ నెల 3న మల్లేశంపై సస్పెన్షన్ వేటు వేస్తూ వెంటనే విధుల నుంచి తొలగించాలని కిందిస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అయితే ఏపీఎం సురేశ్ ఈ సమాచారాన్ని గోప్యంగా ఉంచి మల్లేశంను విధుల్లో కొనసాగిస్తుండడంతో ఆయన పనితీరుపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై ఏపీఎం సురేశ్‌ను వివరణ కోరగా సస్పెన్షన్ ఉత్తర్వులు వచ్చిన మాట వాస్తవమే బిజీ షెడ్యూల్ ఉండడంతో ఈ విషయాన్ని చెప్పలేకపోయామని తెలిపారు. ఆయన స్థానంలో మరో కొత్త బుక్ కీపర్‌ను నియమించమని మాకు ఆదేశాలు వచ్చాయని పేర్కొన్నారు.

డీఈఈసెట్ సర్టిఫికెట్ల వెరిఫికేషన్

వికారాబాద్, ఫిబ్రవరి 10 : ఉమ్మడి రంగారెడ్డి, మేడ్చల్, వికారాబాద్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో డి.ఈ.ఈ.సెట్ 2023-25 రెండు సంవత్సరాల కోర్సులో చేరడానికి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ కోసం హాజరు కాని వారికి ఈనెల 14న మరోసారి అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. వికారాబాద్ డైట్ కళాశాల ప్రిన్సిపాల్ రామాచారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డైట్ కాలేజీ వికారాబాద్‌లో సర్టిఫికెట్స్ వెరిఫికేసన్ ఉంటుందని, ఈనెల 15 నుంచి 17 వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవాలన్నారు. 22వ తేదీన సీట్లు కేటాయిస్తారని తెలిపారు. 23వ తేదీ నుంచి 26వ తేదీ వరకు ఫీజు చెల్లించి, అలాట్‌మెంట్ లెటర్‌తో సీటు అలాట్ అయిన కళాశాలలో ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలను కళాశాలలో 28లోగా రిపోర్ట్ చేయాలని సూచించారు.

ధ్యానంతో ఆరోగ్యం, ప్రశాంతత

మాట్లాడుతున్న ధ్యాన ప్రచార కార్యదర్శి ఆంజనేయరెడ్డి

పరిగి, ఫిబ్రవరి 10 : ధ్యానం చేయడం ద్వారా ఆరోగ్యంతోపాటు మానసిక ప్రశాంతత చేకూరుతుందని పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ ధ్యాన ప్రచార కార్యదర్శి బంగ్లా ఆంజనేయరెడ్డి, ధ్యాన ప్రచారకర్త నవీన్ పేర్కొన్నారు. శనివారం పరిగి మండలం నర్సయ్యగూడ, పోల్కంపల్లి, ఖుదావంద్‌పూర్, రావులపల్లి గ్రామాల్లో నిర్వహించిన ధ్యానంపై అవగాహన కార్యక్రమాల్లో వారు మాట్లాడుతూ తలనొప్పి నుంచి క్యాన్సర్ వరకు ఎలాంటి వ్యాధులనైనా ధ్యానం ద్వారా తగ్గించుకోవచ్చని చెప్పారు. నిత్య జీవితంలో ఎదుర్కొనే అనేక ఒత్తిళ్లతో ఎదుర్కొంటున్న గుండెజబ్బులు, బీపీ, షుగర్ వ్యాధులు ధ్యానం ద్వారా నివారించుకోవచ్చని తెలిపారు. ప్రతిరోజూ ధ్యానం చేయడం అలవర్చుకొని మానసిక ప్రశాంతత పొందాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు లావణ్య, గుండం శైలజ, బాలకృష్ణారెడ్డి, రామచంద్రయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ వినియోగదారుల వివరాల సేకరణ

తాండూరు రూరల్, ఫిబ్రవరి 10 : గ్యాస్ వినియోగదారుల అర్హుల వివరాలు సేకరించినట్లు తాండూరు మండలం అంతారం ప్రత్యేకాధికారి విజయేందర్ తెలిపారు. శనివారం గ్రామంలో ఇంటింటికీ తిరిగి గ్యాస్ లబ్ధిదారుల వివరాలు సేకరించామని తెలిపారు. ప్రభుత్వం త్వరలో రూ.500లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వబోతున్నదని తెలిపారు. అర్హులను గుర్తించి ప్రభుత్వానికి నివేదిక పంపుతామని తెలిపారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ భైరి శ్రీనివాస్, S/o ఎల్లయ్య, R/o. H.No. 65-207, 2వ జోన్ ఏరియా, మందమర్రి, ఆదిలాబాద్ జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన భాశీస్థలం దీని యొక్క ప్లాట్ నెంబరు 55, దీని యొక్క విస్తీర్ణం 200.00 చ.గజాలు, మైత్రి గార్డెన్ ఫేస్-II, దీని యొక్క సర్వే నెంబరులు 150/AA, 214/A, 215/A, 150/E, 214/E, 215/AA, 214/AA, 214/EE, 211, చిలకమర్రి గ్రామం, ఫారుక్‌నగర్ మండలం, మహబూబ్‌నగర్ జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 10-02-2024 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- **సి.హెచ్. మహేశ్ గౌడ్**
న్యాయవాది బి.ఎస్‌సి., ఎల్.ఎల్.బి.,
సిద్దార్థనగర్, సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల.

ఐదేండ్లలో అన్ని రంగాల్లో అభివృద్ధి

పాలకవర్గాన్ని సన్మానించిన గ్రామస్తులు, యువకులు

తాండూరు రూరల్, ఫిబ్రవరి 10 : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఐదేండ్లలో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిలోకి తీసుకొచ్చామని కొత్తాపూర్ సర్పంచ్ సాయిలు అన్నారు. శనివారం గ్రామంలోని శివాజీ యువజన సంఘంతో పాటు యువత తాజా, మాజీ సర్పంచ్, పాలక వర్గ సభ్యులను సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాలు అభివృద్ధి చెందాలనే సంకల్పంతో పల్లె ప్రకృతి వనాలు, హరిత హారం, పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం నిర్వహించిందన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, యువత, అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

కొడంగల్ ప్రజలను విస్మరించిన సీఎం

కొడంగల్, ఫిబ్రవరి 10: కొడంగల్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన రేవంత్‌రెడ్డి సీఎం కాగానే ఇక్కడి ప్రజలను మర్చిపోయారని దౌల్తాబాద్ జడ్పీటీసీ కోట్ల మహిపాల్, కొడంగల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ భీములు తెలిపారు. కొడంగల్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి సీఎం అయిన తర్వాత కొడంగల్ నియోజకవర్గానికి రాకపోవడంతో పాటు ఇక్కడి ప్రజలకు కృతజ్ఞతలు కూడా తెలియజేయలేదని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి అన్న తిరుపతిరెడ్డి కొడంగల్‌లో అధికారం చెలాయిస్తున్నారని ఆరోపించారు. అధికారులు ఎంపీటీసీ, జడ్పీటీసీలను సంప్రదించకుండా.. వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా నియంత పోకడ కొనసాగిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ అధికార ప్రతినిధి సంతోశ్‌కుమార్, తాలూకా వైస్ ప్రెసిడెంట్ బాలరాజు, మాజీ డైరెక్టర్ నర్సింహులు, ఎంపీటీసీ వెంకటప్ప, మాజీ సర్పంచ్ పాండునాయక్, బీసీ నాయకులు కృష్ణ, అశోక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో హత్యాయత్నం

శంకర్‌పల్లి ఫిబ్రవరి10: మద్యం మత్తులో వ్యక్తిపై హత్యాయత్నం చేసిన ఘటన శంకర్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో పరిధిలో జరిగింది. ఎస్ఐ సంతోశ్‌రెడ్డి వివరాల ప్రకారం మండలంలోని గాజులగూడ గ్రామానికి చెందిన పులిమామిడి రాజేందర్‌రెడ్డి(30) గుండె దుర్గాప్రసాద్(30) స్నేహితులు. శుక్రవారం రాజేందర్‌రెడ్డి దవాఖానకు వెళుదామని దుర్గాప్రసాద్ ఇంటికి వెళ్లాడు. ఇద్దరు కలిసి వైన్స్ షాప్‌లో మద్యం తాగారు. రాజేందర్‌రెడ్డి తనకు రావాల్సిన రూ.1000 ఇవ్వాల్సిందిగా దుర్గాప్రసాద్ ను అడగగా లేవని సమాధానం ఇవ్వగా, మాటామాట పెరిగి రాజేందర్‌రెడ్డి రాయితో దుర్గాప్రసాద్ తలపై కొట్టగా స్పృహ తప్పి పడిపోవడంతో రాజేందర్‌రెడ్డి పారిపోయాడు. దుర్గాప్రసాద్‌ను చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. దుర్గాప్రసాద్ తల్లి అంతమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా ! నా క్లయింట్ వై. లింగారెడ్డి, తండ్రి. రామ్ రెడ్డి, R/o. H.No. 4-62, సుల్తాన్‌పూర్, వెంకటాపూర్, ఆర్.ఆర్.జిల్లా - 500005 వారు ఆర్.ఆర్. జిల్లా, ఆమన్‌గల్ మండలం, ఆకుతోటపల్లి గ్రామం వద్ద గల సర్వే నం. 573/1/AA/1/2, 573/1/AA/2, 573/1/AA/1/1/1, 573/1/AA/1/1/1, 573/1/AA/2/2లో ఎ.6-05 గుంటల విస్తీర్ణపు వ్యవసాయ భూమిని కొనుగోలు చేయుటకు శ్రీ తిర్పెల్లి మహేపాల్, తండ్రి. అడివయ్య మరియు బి. నారాయణ, తండ్రి. ఎల్లయ్య మరియు సభావత్ బంజారా, తండ్రి చంద్ర మరియు సభావత్ శంకర్, తండ్రి. చంద్ర, R/o. కడ్తాల్ వారితో చెల్లుబాటగు అమ్మకం ప్రతిఫలం కొరకు అమ్మకం ఒప్పందం కుదుర్చుకున్నారు మరియు నా క్లయింట్ వారికి బయానా చెల్లించారు. ఎవరైనా వ్యక్తి లేదా వ్యక్తులు ఏదేని అభ్యంతరం/ అభ్యంతరాలు కలిగి ఉంటే, ఈ బహిరంగ హెచ్చరిక ప్రకటన నుండి 10 రోజులలోగా సంబంధిత ఒరిజినల్ డాక్యుమెంట్లతో దిగువ సంతకందారును సంప్రదించవచ్చును. లేనియెడల నాక్లయింట్ అమ్మకం లావాదేవీతో ముందుకు సాగుతారు మరియు తరువాత క్లెయిమ్‌లు అనుమతించబడవు.

సం/- **కోట్ల సుధాకర్,** అడ్వకేట్ & లీగల్ అడ్వైజర్
ఇం.నం. 7-3-23, మల్లిఖార్జున నగర్, బైరామల్‌గూడ గ్రామం, సరూర్‌నగర్, హైదరాబాద్ - 500079.
మొబైల్ నం. 0-9390626508
తేది: 10-02-2024

PUBLIC NOTICE

The general public is hereby informed that my clients Smt.Kademoni Satyamma, W/o. Chennaiah (late) Age: 48 Years, Occ: House Wife, R/o. HNo:1-97, Kothapet (Village), Keshampet (Mandal) Rangareddy (District), Telangana-509408 and Sri. Diviti Suresh, S/o. Bala Narsimhulu (Late), Age: 30 Years, Occ: Business, R/o:H.No:19-03, Venkateshwara Colony, Shadnagar (Town) Farooq Nagar (Mandal) Rangareddy (District), Telangan-509216 has entered into agreement of sale on dated: 11-12-2023 to purchase "All that the HNo:19-1, 19-2, 19-3, 19-4, (Assessment No: 1187008355) admeasuring 290 Square Yards (constructed with RCC roof) situated at:Farooq Nagar-Shadnagar (Town), Farooq Nagar (Mandal), Shadnagar (Municipality)within the jurisdiction of Sub-Registrar Farooq Nagar, Ranga Reddy (District), Telangana-509216 bounded by East: Pallati Poshetti House, West: Nagulapalli Road, North: 33 Feet Road, South: D. Bala Narshimulu House".(Herein After Referred as Schedule Property) from its original owner Sri. Cheruka Shiva Kumar, S/o.Narsimhulu (Late), Age:30 Years, Occ: Business, R/o: H.No:28-170, Raithu Colony, Shadnagar (Town) Farooq Nagar (Mandal), Rangareddy (District), Telangana-509216 and Sri.Pallati Naresh, S/o: Pallati Balaraj, Occ: 36 Years, Occ: Business, R/o. H.No:29-157, Padmashali Colony, Shadnagar (Town) Farooq Nagar (Mandal), Rangareddy (District), Telangana-509216 and paid a considerable advance amount, and intended to complete sale transaction within a short period. If any person or persons has or have got any interest, claim or any objection for the sale of the said property by way of sale, mortgage, lease, lien, gift, easement, exchange, possession, inheritance, succession, joint interest or otherwise how soever in respect to the said property and the same are required to intimate to the undersigned together with relevant proof of documents thereof within 7 days of publication of this notice failing which my client shall complete the sale/transaction and all such claims, if any, shall be deemed to have been waived and/or abandoned.

M/s. Aditya Law Firm
Laxmikantham T.Vukkalkar
Pawan T. Vukkalkar, Manoj T. Vukkalkar
Vinay T.Vukkalkar, Advocates
H.No:3-112/6/3, Bheem Reddy Nagar Colony, Boduppal, Uppal Depot, Hyderabad, Telangana-500092
9704829022

విశ్వకర్మలు అన్ని రంగాల్లో ఎదుగాలి

మాట్లాడుతున్న ఆల్ ఇండియా ఫెడరేషన్ విశ్వకర్మ కమిటీ రాష్ట్ర ఇన్‌చార్జి శ్రీనివాస్‌చారి

కొడంగల్, ఫిబ్రవరి 10: విశ్వకర్మల సంఘటితంతో అభ్యున్నతి సాధ్యపడుతుందని ఆల్ ఇండియా ఫెడరేషన్ విశ్వకర్మ కమిటీ రాష్ట్ర ఇన్‌చార్జి మాదారం శ్రీనివాస్‌చారి తెలిపారు. శనివారం పట్టణంలోని మహాదేవుడి ఆలయ ప్రాంగణంలో నియోజకవర్గ స్థాయి విశ్వకర్మకల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వకర్మలు అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించాలని, సంఘటితంగా ఉంటే విశ్వకర్మల సమస్యలను పరిష్కరించుకోవడంతో పాటు హక్కులను సాధించుకోవచ్చని తెలిపారు. ఇందులో భాగంగా విశ్వకర్మ తాలూకా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. అధ్యక్షుడిగా వడ్ల బ్రహ్మయ్యచారి, నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వడ్ల రవీంద్రచారి, యూత్ ప్రెసిడెంట్‌గా రాజేశ్‌చారిలను ఏకగ్రీవంగా ప్రకటించారు. ఈ సమావేశంలో కొడంగల్, దౌల్తాబాద్, బొంరాస్‌పేట, దుద్యాల మండలాల అధ్యక్షులు దశరథ్‌చారి, వెంకట్‌రాములు, వెంకటేశ్‌చారి పాల్గొన్నారు.

పేదల భూముల జోలికి రావద్దు..

భూములను పరిశీలించిన ప్రజాసంఘాల నాయకులు

కొడంగల్, ఫిబ్రవరి 10: అభివృద్ధి పేరుతో పేద రైతుల భూములను లాక్కోవడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని, పేదల భూముల జోలికి వస్తే పోరాటం తప్పదని ప్రజాసంఘాల నాయకులు తెలిపారు. శనివారం వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ హక్కుల పోరాట వేదిక, అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో మండల పరిధి అప్పాయిపల్లి గ్రామంలోని 19 సర్వే నంబర్‌లోని భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటయ్య, చంద్రయ్య, కె. చంద్రయ్య, రమేశ్, శ్రీనివాస్ మాట్లాడుతూ భూమిలేని పేద ప్రజలకు గత ప్రభుత్వం లావణి పట్టాలు బతుకుదెరువు కోసం వచ్చిన 47 కుటుంబాలకు గత 3 తరాల క్రితం అందించడం జరిగిందన్నారు. ఈ రైతులు ఆ భూములపైనే ఆధారపడి జీవనాన్ని కొనసాగిస్తున్నారని, ఇప్పుడు ప్రభుత్వం అభివృద్ధి పేరిట వాటిని తిరిగి తీసుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు ఆరోపించారు. ప్రభుత్వ స్థలాల్లో అభివృద్ధి పనులు నిర్వహించాలని, పేద రైతుల బతుకులు ఆగం చేయవద్దని కోరారు. కార్యక్రమంలో శ్రీనివాస్, బాలప్ప, అంజయ్య, రుక్మిణిబాయి, రాజు, అమృతప్ప, నర్సమ్మ, వెంకటమ్మ, బస్సప్ప, సుశీల, రమేశ్, శివ, ప్రసాద్ శంకర్ పాల్గొన్నారు.

మిషన్ భగీరథ పైపులు అక్రమ రవాణా

డీసీఎంను పట్టుకున్న పోలీసులు

పరిగి టౌన్, ఫిబ్రవరి 10 : మిషన్ భగీరథ పైపులను స్క్రాప్‌లో విక్రయించేందుకు వెళ్తున్న డీసీఎంను పరిగి పోలీసులు పట్టుకున్నారు. శనివారం మర్పల్లి నుంచి మిషన్‌భగీరథ పైపులను ముక్కులుగా చేసి డీసీఎం వ్యానులో పరిగిలో విక్రయించేందుకు వెళ్తుండగా పోలీసులు పట్టుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఆరు గ్యారెంటీల అమలు ప్రశ్నార్థకం

వికారాబాద్, ఫిబ్రవరి 10 : కాంగ్రెస్ ప్రభుత్వం శనివారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను చూస్తే ఎన్నికల సమయంలో ఆ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు ప్రశ్నార్థకంగా మారిందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు. బడ్జెట్‌లో నిరుద్యోగ భృతిని ప్రస్తావించకుండా నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. రైతులకు రుణమాఫీ దాదాపుగా రూ.40 వేల కోట్లు అంచనా అవుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్ ఏ మాత్రం సరిపోయేదిగా లేదన్నారు. మహిళలకు గృహలక్ష్మి పథకానికి సంబంధించి బడ్జెట్‌లో ఎక్కడా ప్రస్తావించలేదన్నారు.

గ్రామాల్లో ఇంటింటి గ్యాస్ కనెక్షన్ సర్వే

కొడంగల్, ఫిబ్రవరి 10: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల పథకాలకు ధరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల గ్యాస్ కనెక్షన్ సర్వేను అధికారులు నిర్వహిస్తున్నారు. శనివారం మండలంలోని టేకల్‌కోడ్, అన్నారం గ్రామాల్లో అధికారులు నిర్వహిస్తున్న సర్వేను తహసీల్దార్ విజయ్‌కుమార్ పరిశీలించారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది నిర్వహిస్తున్న సర్వేలో ధరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల గ్యాస్ కనెక్షన్ నంబరుచ ఆధార్‌కార్డు, రేషన్ కార్డు తదితర వివరాలను నమోదు చేసుకొంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సురేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సాయిబాబా విగ్రహ ఊరేగింపు

పరిగి, ఫిబ్రవరి 10 : పరిగి పట్టణంలోని శ్రీ షిర్డీ సాయి ధ్యాన మందిరం 20వ వార్షిక ఉత్సవాలు శనివారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఉత్సవాలలో మొదటి రోజు శనివారం మధ్యాహ్నం 3 గంటలకు శ్రీ షిర్డీ సాయిబాబా విగ్రహ ఊరేగింపు మందిరం నుంచి ప్రారంభమై తిరిగి ఆలయం వరకు కొనసాగింది. సాయంత్రం 6 గంటల నుంచి 'ఓం సాయి శ్రీ సాయి జయజయ సాయి' అఖండ సాయినామ సంకీర్తన ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి వారు, భక్తులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి